بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ      نَحْمَدُهٗ وَنُصَلِّی عَلٰی رَسُوْلِهِ الْکَرِيْمِ      وَعَلٰی عَبْدِهِ الْمَسِيْحِ الْمَوْعُوْدِ

**Summary of Friday Sermon Huzur-e-Anwar 29.08.2014 (TELUGU)**

# హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం ద్వారా అడుగడుగున మార్గదర్శనము లభించు చున్నందుకు మనము అదృష్టవంతులము. ఇస్లాం వాస్తవికత, దైవభీతి తెలియును. ఎవరిని అనుసరించాలో ఎవరిని కాదో తెలియని విచ్ఛన్న ముస్లిముల వలె లేము. ఈ నామమాత్రపు నాయకులు, ధార్మిక మార్గదర్శకులు వారిని తప్పత్రోవ పట్టించి పరస్పరం హతమార్చుకొనుటకు ప్రేరేపించిరి.

*హజ్రత్ అమీరుల్ ముమినీన్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తాలా బినస్రిహిల్ అజీజ్ 29.08.2014 తేదీన మస్జిద్ బైతుల్ ఫుతూహ్ - లండన్‌లో ప్రసంగించిన ఖుత్బా జుమా సారాంశము*

తషహ్హుద్, తఅవ్వుజ్, సూర ఫాతిహా పఠానానంతరం హుజూరె అన్వర్ అయ్యదహుల్లాహు తాలా బినస్రిహిల్ అజీజ్ ఇట్లు ప్రసంగించిరి.

నేటి సాయంత్రము అహ్మదియ్య జమాఅత్ ఇంగ్లాండ్ సభ అధికారికంగా ప్రారంభమగును. ఇన్షాఅల్లాహ్. కాని ఈ జుమా కూడ సభలోని ఒక భాగమే. నేను గత ఖుత్బాలో చెప్పినట్లు వార్షిక సభకు వచ్చే అతిథులు ఒక సదుద్దేశముతో వత్తురు. ఆ ఉద్దేశమేమనగా ధర్మ వాస్తవికతను తెలుసుకొందురు. ఆధ్యాత్మికతలో ప్రగతి సాధింతురు, పుణ్య వాతావరణ ఛాయలో తమ స్వభావమును గతము కంటే ఉత్తమముగా చేసుకొందురు. మనము చేసిన ప్రతిజ్ఞ ధర్మమునకు ప్రపంచముపై ప్రధాన్యత ఇత్తుమనే దాని గొప్ప గొప్ప మార్గములను అన్వేషించి, తెలుసుకొని వాటిని అనుసరించుటకు ప్రయత్నింతురు. ఇంతకు ముందే పాటించుచున్నచో పూర్వము కంటే అధిక రీతిలో పాటించుటకు ప్రయత్నించవలెను. మానవ హక్కుల పట్ల గతము కంటే అధికముగా శ్రద్ధ వహించవలెను. తమ నాలుకలను దైవస్మరణతో నాన్చుటకు ప్రయత్నించవలెను. ప్రార్థనల వైపు దృష్టి సారించుము. అల్లాహ్, అతని ప్రవక్త మనతో ఆశించిన విధముగా ప్రార్థనల ప్రమాణమును పెంచవలెను. అదేమనగా అల్లాహ్ పవిత్ర ఖురాన్‌లో జిన్నాతుల, మానవుల జన్మ ఉద్దేశము ప్రార్థన అని నిర్ణయించెను. ఇట్లనెను. - وَمَا خَلَقْتُ الْجِنَّ وَالْاِنْسَ اِلَّا لِيَعْبُدُوْنِ *(అల్ జారియాత్: 57)* అనగా జిన్నాతులను, మానవులను, వారు నన్ను ఆరాధించవలెనను ఉద్దేశముతో నేను పుట్టించితిని. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఒక చోట ఇట్లనిరి. ఈ సూక్తి అనుసారము మానవుని జీవిత ముఖ్య ఉద్దేశము అల్లాహ్ ఆరాధన, అల్లాహ్ జ్ఞానము, అల్లాహ్ కొరకే అగుట. కనుక వార్షిక సభకు వచ్చే ప్రతి ఒక్కరు తన ప్రయాణమును అల్లాహ్ కొరకే చేయుచు అల్లాహ్ ప్రీతిని పొందుటను ఉద్దేశముగా చేసుకొనవలెను. ఇటుల కానిచో ఇబ్బందులు పడి, ఖర్చు చేసి వచ్చు వారు ఈ సభ ఉద్దేశమును పూర్తి చేయువారు కారు. వార్షిక సభలో పాల్గొనువారి అతి పెద్ద కర్తవ్యమిది. ఈ కర్తవ్యమును నేరవేర్చినచో వారి ప్రాముఖ్యత పెరుగును. ఇందు వల్లనే వచ్చే ఈ అతిథుల సేవ కొరకు తమను తాము సమర్పించు సేవకుల ప్రాముఖ్యత కూడ గలదు. సేవకులకు రెండు రకాల పుణ్యము, ప్రాధాన్యత గలదు. ఒకటి ఇట్టి అతిథులకు వారు సేవ చేయడమే కాక ఈ కార్యక్రమాలను వింటూ, ఈ సభ ప్రాంగణములో వుంటూ తమ ఆచరణ, విశ్వాస జీవితమును మెరుగుపరచు

కొనుటకు కూడ ప్రయత్నింతురు. ఈ మూడు రోజులు వారి ఆచరణ, విశ్వాస శిక్షణ శిబిరమని అథితులు, సేవకులు, ఉద్యోగులు, విధులు నిర్వహించే వారందరు గుర్తుంచుకోవలెను. కావున ఇందుకు సాధ్యమైనంత వరకు కృషి చేయవలెను, సంపూర్ణ శక్తులను ఉపయోగించవలెను. ఈ సభ ఏ ఉద్దేశములను హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం వివరించిరో వాటిని దృష్టియందుంచు కొనవలెను. ఈ ఆధ్యాత్మిక వాతావరణంలో ఈ సభ ఉద్దేశములను తమ అనుచరుల కొరకు ఎట్లు వుంచిరనగా వాటిని ఆదర్శముగా భావించి ప్రపంచము అనుసరించును. వారిట్లనిరి. నన్ను అనుసరించు వారి హృదయములు పరలోకము వైపు సంపూర్ణముగా ఆకర్షితము కావలెను. అనగా వారికి ఎల్లప్పుడు పరలోకము గుర్తుండవలెను. ఇది సాధారణ విషయము కాదు. మానవుడు తన కృషితో ఈ స్థానమును పొందలేడు. వీలైనంత వరకు ఆచరించి అనంతరం దుఆలో నిమగ్నము కావలెను. ఓ అల్లాహ్! ప్రాపంచిక సమస్యలు, అవరోధాలు అడుగడున నాకు అడ్డంకిగా వున్నాయి. నీ ప్రీతిపాత్రమైన మార్గమున నన్ను నడిపించుము. ఒక చిరంజీవి, ప్రియుని కొరకు వుండవలసిన భయమును నా హృదయములో నింపుము. ఏదేని హింస వలన ఆ భయముండక ప్రేమ వలన వుండును. నా ఏదేని ఒక అచరణ నీ కోపమునకు కారణము కాకూడదు. నీవు చేయవలెనని ఆదేశించిన ఆజ్ఞల వైపు నా అడగు పడవలెను. నీవు చేయకూడదని ఆజ్ఞాపించిన ప్రతి దానిని నా ఆలోచన ద్వేషించుచు నా మెదడులో నుండి తీసివేయుగాక! దైవభీతిని అవలంభించుచు మానవ హక్కులను చెల్లించు వారమగుదుము గాక! దైవ హక్కుల వైపు నా దృష్టి వుండుగాక! నీవు నా జీవిత ఉద్దేశమునకు నిర్ణయించిన దానిని నేను పొందు వాడనగుదు గాక! నీవు నీ దాసులతో ఆశించిన విధముగా ప్రార్థన ప్రమాణమును అందుకొందును గాక! ప్రజలు అనుసరించుటకు గర్వముగా భావించు ఉన్నత ప్రవర్తనల ఆదర్శము అగుదును గాక! కనుక ఈ సభలో పాల్గొని తమ దుఆల, ఆలోచనల ఈ విధానమును అనుసరించవలసిన అవసరము గలదు. మనపై అల్లాహ్ గొప్ప ఉపకారము గలదు. పవిత్ర ఖురాన్‌లో మనకు ప్రార్థనల పద్ధతులను తెలిపి, దాని ప్రమాణములను పొందు మార్గములు చూపినట్లే మానవ హక్కుల గురించి ఉత్తమ ప్రవర్తనలను సూచించెను. ఈ సభలో పాల్గొనువారు ఉత్తమ ప్రవర్తనలను పొందుట, వాటిని చూపుటను హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం తప్పనిసరి చేసిరి. వారు ఈ ప్రమాణమును ఒక చోట ఇట్లు తెలిపిరి. నేను నిజముగా చెప్పుచున్నాను. తన విశ్రాంతిపై తన సోదరుని విశ్రాంతికి సాధ్యమైనంత వరకు ప్రాధాన్యత ఇవ్వనిదే మానవుని విశ్వాసము సరి కానే కాదు. ఇది సాధారణ విషయము కాదు. ఈ ప్రమాణమును పొందుట సామాన్య విషయము కాదు. తమ వసతుల కొద్ది తమ విశ్రాంతిని త్యాగము చేయకుండానే ఇతరులకు విశ్రాంతి కల్గించేవారు చాలా మంది వున్నారు. కాని తమ విశ్రాంతిపై ఇతరుల విశ్రాంతికి ప్రాధాన్యత ఇచ్చేవారు చాలా తక్కువే గలరు. రక్త సంబంధీకుల కొరకు కొందరు కొన్నిసార్లు తమ విశ్రాంతిని త్యాగము చేయుదురు. ఇతరుల విశ్రాంతి గురించి హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లనిరి. ఇతరుల బాధలను తమ బాధలుగా భావించని వరకు నిజమైన విశ్వాసులు కాలేరు. పదములు నావి అయినను తాత్పర్యము ఇదే. వారిట్లనిరి. అనారోగ్యముతో నున్న నా సోదరుడు బాధలో వుండగా నేను సుఖంగా నిద్రించుచున్నచో నా స్థితిపై విచారము. సాధ్యమైనంత వరకు అతనికి విశ్రాంతి కల్గించుటకు ప్రయత్నించుట నా కర్తవ్యము. ధార్మికముగా నా సోదరుడైన వాడు నాతో కఠినముగా ప్రవర్తించినను ఉద్దేశ పూర్వకముగా అతనితో కఠినముగా ప్రవర్తించినచో నాపై విచారము. ఇతనిని ఆధ్యాత్మికంగా రోగిగా భావించి సహనము పాటించుచు అతని కొరకు విలపించుచు దుఆ చేయుట నా కర్తవ్యము. ఈ ప్రమాణమును అల్లాహ్ పవిత్ర ఖురాన్‌లో ఆదేశించెను. رحماء بينهم అనగా విశ్వాసులు పరస్పరము

దయాగుణము కలిగి వుందురు. ఈ దయాగుణము వలన ఒకరు మరొకరి బాధలను అర్థము చేసుకొందురు. బాధను అర్థము చేసుకొని అందుకు ఆచరణీయ కృషి చేయుదురు, దుఆలు కూడ చేయుదురు.

ఈ ప్రమాణమును పొందుటకు మనలో ఎందరు కృషిచేయుచున్నారో పరిశీలించుకోవలసిన అవసరము గలదు. దీనిని ఆచరించినచో మన చిన్న,పెద్దా జగడములన్నియు అంతమైపోవును. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం ద్వారా అడుగడుగున మార్గదర్శనము లభించుచున్నందుకు మనము అదృష్టవంతులము. ఇస్లాం వాస్తవికత, దైవభీతి తెలియును. ఎవరిని అనుసరించాలో ఎవరిని కాదో తెలియని విచ్ఛిన్న ముస్లిముల వలె మనము లేము. ఈ నామమాత్రపు నాయకులు, ధార్మిక మార్గదర్శకులు వారిని తప్పుత్రోవ పట్టించి పరస్పరం హతమార్చుకొనుటకు ప్రేరేపించిరి. అల్లాహ్ వారికి వివేకము ప్రసాదించుటకు దుఆ చేయవలెను. వీరు తమ కర్మల వలన దైవ ప్రకోపమునకు గురికాకూడదు. ఇస్లాం తప్పుడు చిత్రమును ప్రపంచము ముందుంచి ఇస్లాం, ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను అపనిందకు గురిచేయువారు కాకూడదు. ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం తనను నమ్మేవారిని ఇట్లు నిర్వచించిరి. తన నాలుక, హస్తముతో భేదరహితముగా మరో ముస్లిం సురక్షితముగా వున్నప్పుడే అతడు నిజమైన ముస్లిం. మరల హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం సవివరముగా మనకిట్లు తెలిపిరి. నిజమైన విశ్వాసితో స్వధర్మము వారే కాక ఇతర ధర్మము వారు కూడ, నిజమైన ముస్లింతో స్వధర్మము వారే కాక ఇతర ధర్మము వారు కూడ శాంతి, సురక్షితముగా నుందురు. పవిత్ర ఖురాన్ ప్రస్తావించిన గొప్ప ప్రవర్తనలోని కొన్నింటిని నేను ప్రస్తావింతును. ఇట్లనెను.

كُنْتُمْ خَيْرَ أُمَّةٍ أُخْرِجَتْ لِلنَّاسِ تَأْمُرُوْنَ بِالْمَعْرُوْفِ وَتَنْهَوْنَ عَنِ الْمُنْكَرِ (ఆలెఇమ్రాన్:111)

అనగా మానవ జాతి హితము కొరకు ఉద్ధరింపబడిన ఉత్తమ వర్గము మీరు. మీరు ఉత్తమత్వమును బోధింతురు. దౌష్ట్యమును ఆపుదురు. ఇతరులకు లబ్ది కలిగించేవారు, నష్టము నుండి నివారించేవారు. కొద్ది రోజుల క్రితం దానధర్మములు ఇచ్చువారెవరని ఒక సర్వే జరిగెను. వివిధ ధర్మములను పోల్చగా ముస్లిములు దాన ధర్మములు ఇతరుల కంటే ఎక్కువ చేయుదురని తేలినది. దాన ధర్మముల ఆజ్ఞ వలన ఈ సత్కార్యము ముస్లిములలో గలదు. వీరు ఇతర సత్కార్యములను కూడ అవలంభించుటకు అల్లాహ్ అనుగ్రహించు గాక!

మరల అల్లాహ్ ఇట్లనెను. ఇతరులకు తమ ప్రాణములపై ప్రాధాన్యత ఇవ్వుము. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం ఇట్లనిరి. సభ మరొక ఉద్దేశము ఏమనగా అనన్య వ్యక్తులు ఒక చోట సమావేశమైనప్పుడు పలు అవసరాలు ఏర్పడును. ఒక నిజమైన అహ్మదీ కర్తవ్యమేమనగా తన అవసరమును ఇతరుల కొరకు త్యాగము చేసి, ప్రేమ, ఆప్యాయత ఆదర్శమును చూపవలెను. త్యాగము చేయడమే కాక ఈ ఆదర్శములో ప్రేమ, ఆప్యాయత కూడ ప్రతిబింబించవలెను. అల్లాహ్‌కు వినమ్రత ఎంతో ఇష్టము. ఒక విశ్వాసికి వినమ్రత ఆదేశించబడెను. సమాజములో చాలా మంది ప్రోగైనప్పుడు అనేక సమస్యలు ఏర్పడును. గర్వము ఈ సమస్యలను పరిష్కరించుటకు అవరోధముగా మారును. ఒక అహ్మదీ ప్రత్యేకముగా వినమ్రతపై దృష్టి సారించవలెను. ఎందుకనగా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం ఈ లక్షణమును ప్రత్యేకముగా అల్లాహ్ కొనియాడెను. నీ వినమ్రత మార్గములను అతను ఇష్టపడెను. మనము వారి వర్గమైనప్పుడు ఈ లక్షణములను కూడ అవలంభించుటకు ప్రత్యేక శ్రద్ధ వహించవలసిన అవసరము గలదు. మంచి ఆలోచన, సత్యము, సత్యమును వ్యక్తపరచుట, ప్రతి స్థితిలో సత్యము పలుకుట అనివార్యము. సత్యపు, న్యాయపు ప్రమాణము ఎంత వుండవలెననగా

తమకు, తమ ప్రియులకు వ్యతిరేకముగా నున్నను ఎన్నడు సత్యమును వీడకుము. క్షమించుట, సహనము ఈ సత్కార్యములన్నిటిని మనము అవలంభించుటకు ప్రయత్నించవలెను. అనేక వ్యక్తులు సమావేశమైనప్పుడే ఇవి వ్యక్తమగును. కొన్ని విషయాల వలన మానవుని ప్రవర్తనలు తెలియును. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం పవిత్ర ఖురాన్ బోధనల మేరకు తనను నమ్మేవారు వీటిని అవలంభించ వలెని తెలిపిరి. న్యాయము, ఉపకార ప్రమాణమును పొందవలెనని తెలిపిరి. న్యాయము, ఉపకార ప్రమాణములను పవిత్ర ఖురాన్ తెలిపినట్లు మరే పుస్తకము తెలుపలేదు. శత్రువు శత్రుత్వము కూడ న్యాయమునకు అడ్డురాకూడదు. ఇది ఇస్లాం ప్రత్యేక ప్రమాణము, ముస్లిం ప్రత్యేకత, కావలెను కూడ. ఈ సత్కార్యములన్నిటిని అవలంభించు ఆజ్ఞ గలదు. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం ఇట్లనిరి. సభలో అధికంగా ప్రజలు వచ్చినప్పుడు ఉత్తమ ప్రవర్తనల అమలు వ్యక్తమగును. అందరు ప్రోగైనప్పుడే ఉత్తమ ప్రవర్తనలు ప్రత్యక్ష్యమగును. ఉత్తమ ప్రవర్తనలను ప్రత్యక్ష్యము చేసినచో ఇస్లాం అందమైన బోధనను కూడ ప్రవేశపెట్టు వారమగుదుము. ఈ ఆదర్శములే అహ్మదియ్య ప్రచారమునకు కారణమగుచున్నవి. ప్రవర్తనల ఉదాహరణను చూపుటయే ఒక అహ్మదీ ప్రత్యేకత, కావలెను కూడ. అనేకులు ఈ ఉత్తమ ప్రవర్తనలను చూసే సంఘము వైపు ఆకర్షితులగుదురు. తమ పూర్వీకులు సభ శుభముల వలన అహ్మదియ్య సంఘములో చేరినవారు మీలో కూడ అనేకులుండవచ్చును. రెండు నెలల క్రితము జర్మనీలో సభ జరిగెను. పొరుగు దేశము నుండి ఒక ముస్లిమేతర దంపతుల జంట అందులో పాల్గొనెను. వారికి ఇస్లాంపై వ్యతిరేకత లేదా కనీసం ఇస్లాంపై మంచి భావము లేకుండెను. అహ్మదీయులతో కొంచెం పరిచయముండెను. ఇస్లాం శాంతియుత ధర్మమని అహ్మదీయులు గొప్పగా చెప్పుకొందురు. ఇందులో ఎంత వరకు సత్యమున్నదో వెళ్ళి చూద్దామనుకొనిరి. ఎటువంటి ప్రభావము స్వీకరించక విమర్శయే వారి ఉద్ధేశముండెను. సభ వాతావరణము చూసి, భేటి అయిన తర్వాత వారు పూర్తిగా మారిపోయిరి. వారు బైఅత్ కూడ చేసిరి. బైఅత్ దృశ్యమును చూచి అనుకోకుండానే మేము బైఅత్‌లో చేరితిమని కొందరందురు. మనలోని అధికుల ప్రవర్తన వేరు వేరుగా వున్నచో బైఅత్ సమయపు దృశ్యము వారిని ప్రభావితము చేయలేదు. ఏ విధమైన సత్కార్యపు తాత్కాలిక దృశ్యపు స్థితి హృదయమును ఆకర్షించలేదు. సభలో పాల్గొను ప్రతి వ్యక్తి మౌన ప్రచారము చేయును. సేవకుల ఆచరణ మౌన ప్రచారమునకు కారణమగుచున్నదని గత ఖుత్బాలో నేను చెప్పివుంటిని. సేవకులే కాదు సభలో పాల్గొను ప్రతి ఒక్కరు ప్రచారకుడై ఇతరులను ప్రభావితము చేయుచుండును. పాల్గొను ప్రతి పురుషుడు, స్త్రీ, బాలుడు, వృద్ధుడు విధిగా ఇతరుల శ్రద్ధను ఆకర్షించే విధముగా తమ ఆదర్శములను చేసుకొనవలెను. ఈ ఆదర్శములు తాత్కాలికమైనవి కాక మనలను నిజమైన ముస్లిం చేయు మార్పులను శాశ్వతముగా కల్పించుకోవలెను. సభతో సరైన శుభము పొందుటకు మనలోని ప్రతి ఒక్కరు తన ప్రాముఖ్యత, బాధ్యతను గుర్తించవలెను. ఉత్తమ ప్రవర్తనల ప్రత్యక్షమునకు శాంతి సందేశమివ్వలెనను ఆదేశము కూడ గలదు. ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లనిరి. "تقرء وا السلام على من عرفت و من لم تعرف" అనగా తెలిసినను తెలియక పోయినను ప్రతి వ్యక్తికి సలాం చేయుము. ఇది ఎటువంటి ఆజ్ఞ, ఔషధమనగా దీని వాస్తవికతను అర్థము చేసుకొంటూ ఆచరించినచో ప్రపంచ పీడనములు అంతమగును. ఒకడు మరొకడికి శాంతియుత దుఆ చేసినప్పుడు అతని హృదయములో కోపము, కపటము, ద్వేషము లేదా గర్వపు భావాలు ఉత్పన్నమయ్యే ప్రశ్నే వుండదు. కాని హృదయ పూర్వకముగా పిలుపు రావలెను. ఈ దౌష్టములు లేనిచో సమాజములో అశాంతికి ఆస్కారమే వుండదు. కావున సలాంను చాలా విస్తరించవలసిన అవసరమున్నది. తమ వారికి లేదా తెలిసిన వారికే కాక ప్రతి ఒక్కరికి

ఈ సందేశము ఇవ్వవలెనని ఆదేశించి దీనిని ఇస్లాం విస్తరించెను. సభలో పాల్గొను ప్రతి ఒక్కరు దీనిని విధిగా పాటించవలెను. ఈ ప్రాంగణం శాంతితో నిండిపోయేటట్లు ఒకరు మరొకరిపై శాంతిని పంపుము. ఇటుల మనము అల్లాహ్ శుభములను, శాంతిని పొందు వారమగుదుము.

పలు నిర్వహణ విషయములను నేను చెప్పదలచితిని. దీనిని గురించి చాలా శ్రద్ధ వున్నదనుకొనుము. అయినను గుర్తు చేయడం కొరకు చెప్పెదను. చాలా చిన్న పిల్లలు వున్నచో వారు తల్లులతో వుందురు. కాని 8,9 సం॥ల పిల్లలు తండ్రులతో వుందురు. కావున వారిని బయట ఆడిపించుటకు తీసుక పోవలసిన అవసరము లేదు. వారిని తండ్రులు బయటికి తీసుకపోయినచో సభ ప్రాముఖ్యత వారి హృదయాలలో వుండదు. 7 సం॥ల తర్వాత పిల్లలు కాస్త పరిపక్వత చెందుదురు అందుకే నమాజ్ గట్టి ఆదేశము ఇవ్వబడినది. మీరు ఒక ఉద్దేశము తో వచ్చినందున దానిని ఇప్పుడే నేర్చుకొనుము అని పిల్లలతో అనవలెను. బాల్యములోనే శిక్షణ ఇవ్వనిచో పెద్దవారైన తర్వాత కూడ సభ ప్రవిత్రత కలుగదు. పిల్లల సాకుతో తండ్రులు కూడ బయటికి పోవుదురు. పిల్లలు బయట ఆడుకుంటున్నారని ఫిర్యాదులు వచ్చును. సభ గురించి ఒక దుష్ప్రభావము పడును. ఇటులనే సభ కార్యక్రమాలను వినే బదులు స్త్రీలు కూడ బయట కూర్చొని మాట్లాడుకుంటున్నారని ఫిర్యాదులు వచ్చును. వారు కూడ సభ ఉపన్యాసాలను వినవలెను. ఎందుకనగా ఇక్కడ ఉపన్యాసకుని ద్వారా చేయబడుచున్న ప్రతి ఉపన్యాసము విద్యా, ఆధ్యాత్మికతను పెంపొందించుటకు కారణమగును. ఖురాన్, హదీస్, హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం వచనముల కంటే బయటి విషయాలను ఏ అహ్మదీ ఉపన్యాసకుడు చెప్పడు. ఇదే నేటి అవసరము. ఈ విషయపు ప్రాముఖ్యతను అర్థము చేసుకొనుము. పాల్గొని మాత్రమే సభ సంఖ్యను పెంచకుము. లోపల కూర్చొని ఈ సభతో సరైన లబ్ధి పొందుము. కొందరు ఇట్లందురు. ఫలానా వ్యక్తి ఉపన్యాసము విందుము, ఫలానా వ్యక్తి ఉపన్యాసము వినము, ముందే విన్నాము అని కూడ అనకూడదు. ఇవన్నియు తప్పుడు విషయాలే. ప్రతి ఉపన్యాసకుడు సన్నద్ధమై వచ్చును. వారి ఉపన్యాసాలను వినవలెను. సభకు వచ్చినందున సభ మొత్తము కార్యక్రమమును వినవలెను. చిన్న పిల్లల తల్లులకు విడిగా ఏర్పాటు చేసిన మార్కిలో కూడ పిల్లల అల్లరి కంటే ఎక్కువ పిల్లల సాకుతో తల్లులే పరస్పరము ఎక్కువ మాట్లాడుకుంటారు అని ఫిర్యాదులు అందుచున్నాయి. ఇటు వైపు కూడ లజ్న, స్త్రీలు కూడ ప్రత్యేక శ్రద్ధ వహించవలెను. స్త్రీలు మౌనంగా వుండినచో పిల్లల అల్లరి తక్కువే అగును. ఈ విధముగా కొన్ని ఉపన్యాసాలను వారు వినగలరు. ఎంతో కొంత ప్రయోజనము కలుగును. కావున ఇటు వైపు శ్రద్ధ వహించవలెను.

నేను ఇంతకు ముందు చెప్పినట్లు సేవకులకు నేను మరల గుర్తు చేయదలచితిని. ముందుగా తమ విధులను ఉత్తమ రీతిలో నిర్వర్తించుటకు పూర్తి శ్రద్ధ వహించుము. ఏ విషయమును సాధారణమని భావించకుము. ఏ పనిని సామాన్యముగా భావించకుము. సెక్యూరిటి వారు ఉత్తమ ప్రవర్తనలతో పాటు గట్టి నిఘా కూడ వుంచవలెను. ప్రతి వస్తువుపై గట్టి నిఘా వుంచవలెను. సెక్యూరిటి వున్నను ప్రతి అహ్మదీ కూడ తన చుట్టు వాతావరణంలో గట్టి నిఘా వుంచుచు ఏదేని సందేహాస్పద విషయమున్నచో వెంటనే నిర్వహకులకు చెప్పవలెను. రద్దీ సమయము అనగా లోనికి ప్రవేశించేటప్పుడు లేదా బయటికి వెళ్ళేటప్పుడు కూడ సహనము, ఓర్పును ప్రదర్శించవలసిన అవసరము గలదు. రద్దీ సమయములో సెక్యూరిటి వారు కూడ వివేకముతో పనిచేయవలెను. ఇటువంటి సందర్భమున కూడ కొన్ని సార్లు కొన్ని సంఘటనలు జరుగును. కావున చాలా జాగ్రత్త వహించుము. పాల్గొనిన వారిలో డ్యూటి ఇచ్చే సేవకులు కూడ ఆదేశించబడిన విషయమును తు.ఛ పాలింటచవలెను. ఆదేశమిచ్చు

వాడు చిన్న బాలుడైనను వినవలెను. అతడు తన విధులను నిర్వహించుచున్నచో అతని మాట వినుము, ప్రాధాన్యత ఇవ్వుము. ప్రచురించబడిన కార్యక్రమాల పత్రములో అన్ని మార్గదర్శకములు వున్నవి. కావున వాటిని చదివి వాటిని ఆచరించుటకు కృషి చేయుము.

మరో ఫిర్యాదు (ఐడెంటిటి) కార్డు గురించి కూడ అందును. కనుక సభ తర్వాత చెప్పే బదులు ముందే ప్రతి ఒక్కరు తమ కార్డును జాగ్రత్తగా పెట్టు కోవలెను. తనకు పరిచయమున్న వారికి తమ కార్డు ఇవ్వకూడదు. ఎక్కడెక్కడ కూర్చొనుటకు, ఎక్కడెక్కడికి పోవుటకు ఆ కార్డు ఉపయోపడునో అక్కడే దానిని ఉపయోగించవచ్చును. ఒక్క ఆ వ్యక్తి కొరకే ఉపయోగపడును. కావున తన కార్డును, తన మిత్రునికి, బంధువుకు, పరిచయమున్న వ్యక్తికి ఇవ్వకూడదు. ఎవరి కార్డో వారే ఉపయోగించవలెను. అన్నిటి కంటే ముఖ్యమైనదేమనగా అన్ని విధాలా అల్లాహ్ సభను జయప్రదం చేయాలని దుఆ చేయగలరు. ఎవరికి ఎంత స్థోమతి వున్నదో అంత వరకు దానము కూడ రోజు ఇవ్వవచ్చును, ఇవ్వవలెను కూడ. అల్లాహ్ సర్వ విధాలా ఈ సభను జయప్రదంచేయు గాక. మనము ఈ సభ శుభములను పొందు వారమగుదము గాక! (ఆమీన్)

☼☼☼☼☼

*Summarized by: Majlis Ansarullah Bharat, Translated by:Hafiz Syed Rasool Niyaz, For Telugu Desk*

Published by: Nazarath Nashr-O-Isha'ath, e-mail:telugudesk@yahoo.in
P.O.:Qadian, Dist:Gurdaspur, Pin:143516, Punjab

**BOOK POST (PRINTED MATTER)**

To,

........................................................................................

........................................................................................